నియోజకవర్గాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు

గద్వాల, మార్చి 13: యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా ప్రభుత్వం ఉపా ధికల్పన, శిక్షణశాఖ ఆధ్వర్యంలో నూ తనంగా గ్రామీణ నియోజకవర్గాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి సంజయ్‌కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలోని అలం పుల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఏటీసీ కేంద్రాలకు అందుబాటులో ఉన్న మూడు ఎకరాల స్థలాన్ని గుర్తించమన్నారు. పూర్తి వివరాలతో కూడిన నివేదికను సోమవారం లోపు అందజేస్తామన్నారు. జూమ్ సమా వేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గద్వాలే లక్ష్యంగా పనిచేయాలి

సూచలను చేస్తున్న అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాలటౌన్, మార్చి 13 : స్వచ్ఛ గద్వాల లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని అదనపు కలెక్టర్, మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి నర్సింగరావు సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో, ప్రధాన రహదారుల గుండా గురువారం మున్సిపల్ కమిషనర్ దశరథ్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకుని పట్టణాన్ని మరింత శుభ్రంగా ఉంచేవిధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మురుగు, పారిశుధ్యం లోపిం చకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

బడుగు బలహీన వర్గాల పక్షపాతి ఎమ్మెల్సీ కవిత

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య
- అయిజలో బాలింతలు, గర్భిణులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

గర్భిణులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

అయిజ, మార్చి 13 : రాష్ట్రంలోని బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం, విద్యలో 46 శాతం, ఉద్యోగాల కల్పనలో 46 శాతం అమలు చేయాలని ప్రభుత్వంపై నిరంతర పోరాటం చేస్తూ బడుగు, బలహీన వర్గాల పక్షపాతిగా జాగృతి రాష్ట్ర అధ్య క్షురాలు, ఎమ్మెల్సీ కవిత వ్యవహరిస్తుందని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య అన్నారు. గురువారం ఎమ్మెల్సీ కవిత పుట్టినరోజు సందర్భంగా పట్ట ణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత కవితకే దక్కిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విష్ణు, బీఆర్ఎస్వీ పట్టణ మాజీ అధ్య క్షుడు కుర్వ వీరేశ్, గోపాల్, మాధవ్, రాజు, మధు, యాసిన్ పాల్గొన్నారు.

మహిళలు అగ్రస్థానాల్లో ఉండాలి

వనపర్తి టౌన్, మార్చి 13 : మహిళలు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉండాలని, మహిళా అభివృద్ధితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎస్పీ రావుల గిరి ధర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సఖి సెంటర్ ప్రాంగణంలో రూరల్ డెవపల్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ థామస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉండాలన్నారు. విద్యార్థులు పాఠశాల దశలోనే తమ జీవిత ఆశయాన్ని ఏర్పర్చు కోవాలని ఎస్పీ రావుల గిరి ధర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని హరిజనవాడ జెడ్పీ హెచ్ఎస్ స్కూల్‌లో జరిగిన టాలెంట్ టెస్ట్ బహుమతి ప్రదాన కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఒక ఆశయాన్ని నిర్దేశిం చుకొని అందుకోసం కృషి చేయాలన్నారు. అనంతరం మండలస్థాయిలో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ టాలెంట్ టెస్ట్‌లో విజేతలుగా నిలిచిన సంగీత, శైలజ, వర్షితలకు బహుమ తుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, సఖి కేంద్ర నిర్వా హకురాలు కవిత, జువైనల్ జస్టిస్ బోర్డ్ మెంబర్ గిరిజ ప్రీతి, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ వనజకుమారి, డాక్టర్ నిర్మల విల్లిం గ్టన్, ఆయా శాఖాల అధికారులు, ఎంఈవో మద్దిలేటి, హెచ్ఎంలు ఉమా డేవి, చంద్ర శేఖర్, వరలక్ష్మి, ఉన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను అందించాలి

- అదనపు డీజీపీ సంజయ్‌కుమార్ జైన్

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 13 : సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉప యోగించి విద్యను అందించాలని అదనపు డీజీపీ సంజయ్‌కుమార్‌జైన్ తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలోని పదో పటాల ముగు గురువారం రోజు సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా పదోపటాలములో నూతనంగా నిర్మించిన చిల్డ్రన్‌పార్కు, సాయుధ చైతన్య స్కూల్ డ్యూయల్ డెస్క్‌లను, మరియు పదోపటాలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను అదనపు డీజీపీ సంజ య్‌కుమార్ జైన్ ప్రారంభించారు. అదనపు డీజీపీ సాయుధచైతన్య స్కూల్ టీచర్స్‌తో మాట్లాడుతూ సంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థులకు విద్యాను అందించాలని కోరారు. అలాగే బెటాలియన్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, అధికారులు, సిబ్బంది యొక్క పని తీరుపై సమీక్షించారు. అనంతరం సాయుధచైతన్య స్కూల్ విద్యార్థులు సంజయ్‌కుమార్ జైన్‌కు రంగోళితో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో క మాండెంట్ సాంబయ్య, ఎస్పీ శ్రీనివాస్‌రావు, అదనపు కమాండెంట్ జయరాజు, అసిస్టెంట్ కమాండెంట్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాసులు, పాణి, ఆర్ఐలు వెంకటేశ్వర్లు, రాజారావు, రాజేశ్, శ్రీధర్, రమేశ్‌బాబు, హెచ్ఎం షాషావలి, స్కూల్ ఇన్‌చార్జి కుమార్, పటాలం సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

అయిజ, మార్చి 13 : పది పరీక్షా కేంద్రాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఎంఈవో రాములు సీఎస్, డీవోలను ఆదేశించారు. గురువారం పట్ట ణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో పది పరీక్షల నిర్వహణ, కేంద్రాల్లో సౌకర్యాల కల్పన తదితర అంశాలపై సీఎస్, డీవోలతో ఎంఈవో సమీక్ష చేశారు. ఆరు పరీక్ష కేంద్రాలకు రాష్ట్ర విద్యాశాఖ 1154 మంది విద్యార్థులను కేటాయించిందన్నారు. 6 మంది సీఎస్‌లు, 6 మంది డీవోలతోపాటు దాదాపు 60 మంది ఇన్విజిలెటర్లను నియమించినట్లు ఎంఈవో తెలిపారు. ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్న పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తాగునీరు, విద్యుత్, ఫర్నీచర్ తప్పని సరిగ్గా ఉండేలా చూడాలన్నారు. వేసవి దృష్ట్యా వైద్య, ఆరోగ్యశాఖ ప్రథమ చికిత్సకు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. సమావేశంలో సీఎ స్‌లు, డీవోలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ॥ 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

వ్యాధులను నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, మార్చి 13 : జిల్లాలో సంక్రమిత, అసంక్ర మిత వ్యాధులను నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్య అధికారులను ఆదేశించారు. క్షయవ్యాధి, మధుమేహం, వేసవికాలంలో వచ్చే వడదెబ్బలను అరికట్టేందుకు వైద్య శాఖ ద్వారా చేపడు తున్న చర్యలపై గురువారం కలెక్ట రేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మిషన్ మధుమేహ ద్వారా జిల్లాలోని 40 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మధుమేహం వ్యాధిని ముందుగానే గుర్తించి వ్యాధి నివార ణకు మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో 40సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికీ నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు ఇప్పటి వరకు దాదాపు 70శాతం పూర్తి అయ్యిందని, మిగిలినవి మార్చి 25లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. దాదాపు 99శాతం ప్రక్రియ పూర్తి అయ్యిందని, మిగిలిన ఒక్క శాతం కూడ త్వరలో పూర్తి చేస్తామని ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్‌రెడ్డి తెలిపారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే సెలైన్, అవసర మైన మందులు ఇచ్చి పూర్తిస్థాయి వైద్యం అందించే విధంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వడదెబ్బ బారిన పడకుండా తగిన సలహాలు సూచనలు ప్రచారం చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు సాయినా థ్‌రెడ్డి, రామచంద్ర రావు, పరిమళ, బాసిత్ పాల్గొన్నారు.

బోధన చేసేందుకు
ఏర్పాట్లు చేయాలి

వనపర్తి టౌన్, మార్చి 13 : ప్రభుత్వ పాఠశాలల్లో బాష, గణిత విషయాల్లో వెనుక బడిన 3, 4, 5 తరగతుల విద్యార్థులు వాటిపై పట్టు సాధించేలా ఏఐ టూల్స్ ద్వారా బోధన చేసేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి హాజర య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాష, గణి త విషయాల్లో వెనుక బడిన 3,4,5 తరగ తుల విద్యార్థులు వాటిపై పట్టుసా ధించేలా ఏఐ టూ ల్స్ ద్వారా బోధన చేసేం దుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 15వ తేదీ నుంచి పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో ఎంపిక చేయ బడిన 11 పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్ ఆధారిత బోధన ప్రారంభం కావాలన్నారు. ఆయా మండలాల ఎంఈవోలు చొరవ తీసు కొని సకాలంలో ప్రారంభించే విధంగా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు.

పనులు వేగవంతంగా చేపట్టాలి

వనపర్తి టౌన్, మార్చి 13 : మండలంలోని రాజపేటలో ఉన్న విద్యుత్ ఉప కేంద్రం పనులు వేగవంతంగా చేపట్టాలని ఇన్‌చార్జి స్పెషల్ ఆఫీసర్ చీఫ్ ఇంజినీర్ పాండే అన్నారు. గురువారం రాజపేటలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో అదనపు 5ఎంవీఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు వేసవికాలంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తుగా పూర్తి చేయవల్సిన పనులలో భాగంగా వనపర్తి మండలంలోని 33/11కేవీ రాజ పేట సబ్ స్టేషన్‌లో ఓవర్ లోడ్ అయినటువంటి 5ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌తోపాటు అదనంగా రూ.1.2కోట్ల బడ్జెట్‌తో 5ఎంవీఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్‌ను చార్జ్ చేస్తున్నట్లు తెలిపారు. నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయ డంతో రాజ పేట, అచ్చ తాపురం, నాగవరం, తదితర తండాలకు విద్యుత్ సర ఫరాలో లో వోల్టేజ్ సమస్య లేకుండా విద్యుత్ సర ఫరా ఉంటుందన్నారు. అదేవిధంగా జిల్లాలో సూపరింటెండింగ్ ఇంజినీర్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి పనులను పర్యవేక్షించారు. త్వరితగతిన పనులను పూర్తిచే యాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ రాజశేఖరం, డివి జనల్ ఇంజినీర్ ఆపరేషన్ టీజీఎ స్పీ డీఎల్ వనపర్తి శ్రీనివాస్, డివిజనల్ ఇంజినీర్ టెక్నికల్ వెంకట శివరాం, జావిద్ ఆహ్మద్, చంద్ర శేఖర్ ఉన్నారు.

సమస్యల
పరిష్కారానికే మార్నింగ్ వాక్

పెబ్బేరు, మార్చి 13 : ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకే మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ రాచాల యుగంధర్‌గౌడ్ అన్నారు. గురువారం పెబ్బేరులో నిర్వ హించిన మార్నింగ్ వాక్ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెబ్బేరులో మార్కెట్ గోదా ముగు కాలి పోయి యేడాది కావొస్తున్నా ఇప్పటి వరకు పోలీసులు నిందితులను పట్టుకోవడం లేదని ఆరో పించారు. ప్రభుత్వ ఆస్తికి నష్టం చేకూర్చిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్టాండులోనూ కనీస సౌకర్యాలు లేక ప్రయా ణికులు ఇబ్బందులు పడుతున్నారని, 455, 456 సర్వే నెంబర్లలోని బీసీ ప్లాట్లను కొందరు ఆక్రమించుకుంటున్నారని వారిపై చర్యలు తీసు కోవాలని రాచాల డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ పొలి టికల్ జేఏసీ అధ్యక్షుడు తిరుపతయ్య, రాష్ట్ర కార్యదర్శి వీవీ గౌడ్, జిల్లా మహిళా అధ్య క్షురాలు స్వప్న పాల్గొన్నారు.

వరి పంటను రక్షించుకోవాలి

అయిజ, మార్చి 13 : వేసవి దృష్ట్యా ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో వరిపంటను రక్షించుకు నేందుకు రైతులు సస్యరక్షణ చర్యలు తీసు కోవాల్సిన అవసరం ఉందని ఏఈవో లోకరాజు అన్నారు. గురువారం మండలంలోని ఉత్త నూల్ శివారులోని గంగమ్మ చెరువు, కొత్త చెరువు ఆయకట్టు పరిధిలో సాగు చేసిన వరి పొలాలను ఏఈవో పరి శీలించారు. ముం దస్తు జాగ్రత్తల్లో భాగంగా 10 గ్రాముల యూరియాను లీటర్ నీటికి కలిపి ఉదయం లేదా సాయంత్రం వేళ పిచికారీ చేస్తే కొంత మేర వరి పంటకు ఉపశమనం కలుగు తుందని వివరించారు. వేసవిలో పంటల రక్షణకు రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

విద్యార్థులకు అద్దాలు పంపిణీ

ఖిల్లా ఘణపురం, మార్చి 13 : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఆర్ బీఎస్‌కే ఆధ్వర్యంలో గతంలో పాఠశాల విద్యార్థులకు కంటి వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. ఈ శిబిరంలో కంటి సమస్యలను గుర్తించిన విద్యార్థులకు గురువారం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో కళ్ల అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, భానుప్రకాశ్, సురేందర్‌రెడ్డి, అర్జున్ పాల్గొన్నారు.

ఫారం 6,7,8 అప్లికేషన్లను పరిష్కారించాలి

వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్, అధికారులు

వనపర్తి టౌన్, మార్చి 13 : ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పెండింగ్‌లో ఉన్న ఫారం 6,7,8 అప్లికేషన్లను త్వరితగతిన పరి ష్కారించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం తెలంగాణ ఎన్నికల సీఈవో సుదర్శన్‌రెడ్డి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంక ట్వేర్, ఆర్డీవో సుబ్రమ ణ్యంలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఈవో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ మార్చి 19వ తేదీలోగా ఈఆర్వో స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతిని ధుల సమావేశం పూర్తిచే యాలని చెప్పారు. మార్చి 22లోగా జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతిని ధుల సమా వేశం నిర్వ హించాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫారం 6,7,8 అప్లి కేషన్లు మార్చి 21లోగా పరిష్కరించాలని ఆదేశించారు. సమా వేశంలో తాసీల్దార్ కిషన్, అధికారులు పాల్గొన్నారు.

హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎస్పీ రావుల గిరిధర్

ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, మార్చి 13 : జిల్లా ప్రజలు హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో ప్రకృతిలో లభించే, చర్మానికి, పర్యావరణానికి హానీ కలిగించని సహజ సిద్ధమైన రంగులను వినియోగించి ప్రశాంత వాతావర ణంలో, ఆనందోత్సవాలతో జరు పుకోవాలని ఎస్పీ రావుల గిరి ధర్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోలీ ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు, వాహనాలపై రంగులు లేదా రంగు నీటిని విసరడం నిషేధించబడిందన్నారు. బైకులపై, కార్లతో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తప్పవని అన్నారు. హోలీ పండుగ అనంతరం చెరు వుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. హోలీ పండుగ సందర్భంగా శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హోలీ జరు పుకోవాలన్నారు. ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక బందో బస్తు ఏర్పాట్లను చేసినట్లు వివరించారు. ఈ హోలీ మీ జీవి తాల్లో రంగులు నింపాలని కోరుతున్నట్లు ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

అమరచింతలో..

అమరచింత, మార్చి 13 : దేశవ్యాప్తంగా శుక్రవారం ప్రజలు నిర్వహించుకునే హోలీ పండుగను ప్రజలు ప్రశాంతంగా జరు పుకోవాలని అమరచింత ఎస్సై సురేశ్ సూచించారు. గురువారం ఆయన పట్టణంలోని కాళికమాత ఆలయం వద్ద కాల నీహాసులు హోలీ పండుగలో చల్లుకునే రంగలల్లో కల్తీవస్తువులను వాడడంతో అనారోగ్యల భారీన పడే ప్రమాదం ఉందని, అలా కాకుండా మన ఇంట్లోనే తయారు చేసుకునే సంప్రదాయ రంగులతో ప్రశాంత వాతావరణంలో సంబురాలను జరుపుకోవాలని కోరారు.

రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య


సమావేశంలో మాట్లాడుతున్న పల్లయ్య

గద్వాల, మార్చి 13 : గురుకులాల్లో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం అసెంబ్లీలో గవర్నర్ చేత అబద్ధాలు మాట్లాడించడమే కాకుండా, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చావును కోరుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాలుకను కోస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. తక్షణమే త్వరలో ప్రవేశ పెట్టనున్న బడ్జెట్‌లో 15 శాతం నిధులు విద్యారంగానికి కేటా యించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పెండిం గ్‌లో ఉన్న ఫీజు రీయిం బర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలన్నారు. యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5లక్షలు, విద్యా భరోసా కార్డు ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి 12వేల ఉద్యోగాలు ఇచ్చి 55 వేల ఉద్యోగాలు ఇచ్చినామని చెప్తా ఉంటే మందికి పుట్టిన బిడ్డ మా బిడ్డా అని చెప్పుకున్నట్లు ఆయన తీరు ఉందన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల, రైతుల ఆత్మహత్యలు ముమ్మాటికి రేవం తెడ్డి సర్కారు హత్యలే అన్నారు. కార్యక్రమంలో టవర్ మగ్బూల్, మాధవ, గోపాల్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే
పాగపుల్లారెడ్డి అల్లుడు మృతి

ధరూరు, మార్చి 13 : గద్వాల మాజీ ఎమ్మెల్యే దివంగత నేత పాగపుల్లారెడ్డి అల్లుడు డాక్టర్ సర్వే శ్వర్‌రెడ్డి ఎంఎస్, ఎంసీహెచ్ మృతి చెందినట్లు సన్నిహిత వర్గాలు తెలిపారు. ధరూరు మండలం గార్లపాడు గ్రామానికి చెందిన సర్వే శ్వర్‌రెడ్డి వైద్యుడిగా ప్రజలకు సేవలు అందించారు. నీలోఫర్ దవాఖానలో చిల్డ్రన్ సర్జన్ హెచ్‌వోడీగా, తార్నాకలోని సురక్ష దవాఖానలో వైద్య సేవలు అందించినట్లు తెలిపారు.

అరెస్టు చేయడం సరికాదు

గద్వాలరూరల్, మార్చి 13 : హైదరాబాద్‌లోని ఉస్మానియా క్యాంపస్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన దీక్షలో కూర్చున వారిని బలవంతంగా దీక్షను భగ్నం చేస్తూ, అరెస్టు చేయడం సరికాదని ఎమ్మార్పీఎస్ నాయకుడు అశోక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాకుడు మంద కృష్ణ ఆదేశాల మేరకు చేప ట్టిన దీక్ష శిబిరానికి చేరు కొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని పూర్తిగా అమలు చేసి ఎస్సీ 58ఉపకులాల ప్రజలకు విద్యపరంగా, ఉద్యోగపరంగా అన్ని అభివృద్ధి చేందేందుకు చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటన్న, ఆంజనేయులు, పరశురాం, కన్నా, తిమ్మన్న, రమేశ్, సవారన్న, రాములు, రంగస్వామి, బీసన్న, రవి, సుధాకర్ పాల్గొన్నారు.

విద్యారంగానికి
15 శాతం నిధులు కేటాయించాలి

వనపర్తి టౌన్, మార్చి 13 : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని, పెండిం గ్‌లో ఉన్న ఫీజు రీయిం బర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకా యిలను, ఖాళీగా ఉన్న బోధన సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జ్ఞానేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పలు డిమాం డ్లతోకూడిన వినతి త్రాన్ని కలెక్టర్ ఆదర్శ్ సురభికి అందజేశారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్ట బోయే రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటా యిచాలన్నారు. విద్యారంగంలో మార్పులు తీసుకువస్తామని హామీలు ఇచ్చిన అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వది లేసిందన్నారు. యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్‌ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి, నిరు ద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోదని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర ఉపాధ్య క్షుడు బంటి, నంద పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

ఖిల్లా ఘణపురం, మార్చి 13 : గణపసముద్రంను రిజర్వాయర్‌గా మార్చడం ద్వారా రైతులు కోల్పో తున్న విలువైన భూములకు ఎకరాకు రూ.40లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడు జబ్బార్, భూ నిర్వా సితుల కమిటీ కన్వీనర్ రాళ్లకృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన భూ నిర్వా సితుల సమావేశంలో వారు మాట్లాడుతూ గణపసముద్రాన్ని రిజర్వాయర్‌గా మార్చడం ద్వారా రైతులు కోల్పోతున్న విలువైన భూములకు ఎకరాకు రూ.40లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అదేవి ధంగా 2013 భూసేకరణ చట్టం ప్రకారం అన్ని వసతులను సమకూర్చాలని అన్నారు. గణప సముద్రం రిజర్వాయర్‌లో 625 ఎకరాల భూమిని వెయ్యి మందికి పైగా రైతులు భూములను కోల్పోయి నిరాశ్రయులైన రైతులకు ఆదుకోవడంలో ప్రభుత్వం విఫల మైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వం కోల్పో యిన గణపురం, వెంకటాంపల్లి, అంతాయపల్లి శివారులోని రైతులను, వ్యవసాయ ఆదారితమైన కూలీలను 18 ఏండ్లు నిండిన యువతీ ఉపకులకు 2013 చట్టం ప్రకారం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో గొర్రెల పెంపకందారుల సహకార జిల్లా యూనియన్ డైరెక్టర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్య క్షుడు దేవేందర్, మాజీ జెడ్పీటీసీ సామ్యనాయక్, మాజీ మార్కెట్ కమిటీ డ